TGTEL/26/A4015

తెలంగాణ మంజీరా

సామాన్యుని చేతిలో అక్షర అస్త్రం తెలంగాణ మంజీరా

98496 38320

హైదరాబాద్ 02 ఎడిటర్ : సత్యనారాయణ 23 శుక్రవారం అక్టోబర్ 2026 పేజీలు 4 సంపుటి:01 సంచిక : 163 తెలుగువారి పత్రిక..... మీ కోసం

మంత్రులు, ఎమ్మెల్యేల కార్లకు

ధరల పరిమితి..

తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం

-తమిళనాడులో మంత్రులు, ఎమ్మెల్యేల అధికారిక వాహనాలపై ధరల పరిమితి

-మంత్రులకు రూ. 26 లక్షలు, ఎమ్మెల్యేలకు రూ. 15 లక్షలుగా గరిష్ఠ ధర

-పదవి కోల్పోతే వాహనాలను ప్రభుత్వానికి తిరిగి అప్పగించాలన్న నిబంధన

-ప్రభుత్వ ఈ-మార్కెట్‌ప్లేస్ పోర్టల్ ద్వారానే కొనుగోలు చేయాలన్న ప్రభుత్వం

-ఏటా వాహనాల కొనుగోలు ధరల పరిమితిపై 5 శాతం పెంపునకు అవకాశం

తెలంగాణ మంజీరా అక్టోబర్ 22

తమిళనాడు ప్రభుత్వం మంత్రులు, శాసనసభ్యులకు కేటాయించే అధికారిక వాహనాల కొనుగోలుపై కొత్త నిబంధనలను అమల్లోకి తీసుకువచ్చింది. మంత్రులు, ఇతర సీనియర్ ప్రజాప్రతినిధులకు రూ. 26 లక్షల వరకు, ఇతర ఎమ్మెల్యేలకు రూ. 15 లక్షల వరకు గరిష్ఠ ధర పరిమితిని విధిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు శాసనసభ్యుల ప్రయాణ భత్యం నిబంధనలను సవరిస్తూ కొత్త గెజిట్ నోటిఫికేషన్‌ను జారీ చేసింది.నూతన నిబంధనల ప్రకారం.. మంత్రులతో పాటు స్పీకర్, డిప్యూటీ స్పీకర్, ప్రతిపక్ష నాయకుడు, ప్రభుత్వ చీఫ్ విప్‌ల కోసం కొనుగోలు చేసే వాహనం ధర రూ. 26 లక్షలకు మించకూడదు. మిగతా ఎమ్మెల్యేలందరికీ ఈ పరిమితిని రూ. 15 లక్షలుగా నిర్ణయించారు. ఈ గరిష్ఠ ధరలోనే వాహనం ఎక్స్-షోరూమ్ ధర, పన్నులు, రిజిస్ట్రేషన్ ఛార్జీలు, మోటారు ఇన్సూరెన్స్ ప్రీమియంలు కలిసి ఉంటాయని ప్రభుత్వం స్పష్టం చేసింది.

మిగతా 2 లో

ఇన్‌స్టాగ్రామ్‌లోకి సోనియా గాంధీ ఎంట్రీ..

తొలి పోస్ట్ ఏంటంటే..!

-తన కొత్త పుస్తకం తొలి కాపీని పంచుకున్న సోనియా

-ప్రేమ, బాధ్యత, నష్టాలు, తనకంటూ ఓ స్థానం వెతుక్కున్న ప్రయాణం అని వ్యాఖ్య

తెలంగాణ మంజీరా అక్టోబర్ 22

కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ తొలిసారి ఇన్‌స్టాగ్రామ్‌లో అడుగుపెట్టారు. తన రాబోయే పుస్తకం 'బిలాంగింగ్: ఏ జర్నీ ఆఫ్ లవ్' అభిమానులతో పంచుకున్నారు. ప్రేమ, బాధ్యత, నష్టాలు, తనకంటూ ఓ స్థానం వెతుక్కున్న ప్రయాణం ఇందులో ఉంటుందని వెల్లడించారు. ఈ పుస్తకం నవంబరు 10న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. 544 పేజీల ఈ పుస్తకంలో సోనియా తన వ్యక్తిగత జీవితంలోని కీలక ఘట్టాలను వివరించనున్నారు. 1965లో ఇంగ్లాండ్‌లోని కేంబ్రిడ్జ్‌లో విద్యార్థినిగా ఉన్నప్పుడు రాజీవ్ గాంధీని కలుసుకోవడంతో ఈ కథ మొదలవుతుంది. 1968లో వీరి వివాహం జరిగింది. అనంతరం సోనియా భారత్‌కు వచ్చి కొత్త జీవితాన్ని ప్రారంభించారు.ఇటలీలో గడిపిన రోజులు, నెహ్రూ-గాంధీ కుటుంబంలోకి అడుగుపెట్టడం, అత్త ఇందిరా గాంధీతో పరిచయం, భారతీయ జీవనశైలికి అలవాటు పడిన తీరును ఈ పుస్తకంలో ప్రస్తావించారు..కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ తొలిసారి ఇన్‌స్టాగ్రామ్‌లో అడుగుపెట్టారు. తన రాబోయే పుస్తకం 'బిలాంగింగ్: ఏ జర్నీ ఆఫ్ లవ్' అభిమానులతో పంచుకున్నారు.

స్మిత్ మచ్చర్‌తో కలిసి

జ్యోతి ప్రజ్వలన..

ప్రధాని మోదీకి నెతన్యాహు నుంచి ప్రత్యేక ఆహ్వానం

తెలంగాణ మంజీరా అక్టోబర్ 22

ఇజ్రాయెల్ స్వాతంత్ర్య దినోత్సవ జ్యోతిని వెలిగించాలని పిలుపుభారత పైలట్ కెప్టెన్ స్మిత్ మచ్చర్‌తో కలిసి పాల్గొనాలని విజ్ఞప్తి_ఉగ్రవాదంపై నేలపైనా,గగనతలంలోనూపోరాడుతునా ్నమన్న నేతలు పశ్చిమాసియాలో శాంతి స్థాపనపై ఇరు దేశాధినేతల చర్చలు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఇజ్రాయెల్ నుంచి ఒక అరుదైన గౌరవం లభించింది. ఇజ్రాయెల్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా నిర్వహించే జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా ఆ దేశ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు స్వయంగా మోదీని ఆహ్వానించారు. భారత పైలట్ కెప్టెన్ స్మిత్ మచ్చర్‌తో కలిసి ఈ జ్యోతిని వెలిగించాలని కోరడం ఈ ఆహ్వానంలోని విశేషం.గురువారం ఇరువురు నేతలు టెలిఫోన్ ద్వారా సంభాషించారు. ఈ సందర్భంగా నెతన్యాహు చేసిన ప్రతిపాదనకు ప్రధాని మోదీ ధన్యవాదాలు తెలియజేశారు. భారత్, ఇజ్రాయెల్ దేశాలు ఉగ్రవాదంపై పోరాడుతున్నాయనిమోదీవ్యాఖ్యానించిన ట్లు ప్రధానమంత్రి కార్యాలయం వెల్లడించింది.గత సెప్టెంబర్‌లో దుబాయ్ నుంచి టెల్ అవీవ్ వెళుతున్న 'ఫ్లైదుబాయ్' విమానంలో తన సహ పైలట్ జరిపిన దాడిని భారత పైలట్ కెప్టెన్ స్మిత్ మచ్చర్ వీరోచితంగా అడ్డుకున్నారు

నోబెల్' రాలేదని అసంతృప్తి..

ఇప్పుడు 'పులిట్జర్' పైన కూడా!

తనకు పులిట్జర్ రావాల్సిందని ట్రంప్ వ్యాఖ్య

నోబెల్ శాంతి బహుమతి కూడా రాలేదని అసంతృప్తి

రష్యా దర్యాప్తు కథనాలు తప్పుగా ఉన్నాయని ఆరోపణ

ట్రంప్ వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో వ్యంగ్య పోస్టులు

2026 పులిట్జర్ అవార్డుల్లో ట్రంప్ ప్రభుత్వంపై కథనాలకు గుర్తింపు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు మరో అవార్డు కావాలట! యుద్ధాలు ఆపినందుకు నోబెల్ శాంతి బహుమతి రావాల్సిందని పదేపదే చెబుతున్న ఆయన.. ఇప్పుడు పులిట్జర్ పురస్కారంపైనా తనకు హక్కు ఉందంటున్నారు. నేను రాసిన రచనలకుగానూ ఆ అవార్డు రావాల్సిందని వ్యాఖ్యానించారు. మిగతా 2లో..

సిరిసిల్ల జానపద జాతరకు కేటీఆర్‌కు ఆహ్వానం

తెలంగాణ జానపద పరిశ్రమ ఆధ్వర్యంలో కార్యక్రమ నిర్వహణ

రాష్ట్ర సాధనలో కళాకారుల పాత్రను కొనియాడిన కేటీఆర్

వేడుకల విజయవంతానికి పూర్తి సహకారం అందిస్తానని హామీ

పాల్గొననున్న 33 జిల్లాలకు చెందిన జానపద కళాకారులు

తెలంగాణ మంజీరా అక్టోబర్ 22

సిరిసిల్లలో త్వరలో నిర్వహించనున్న 'జానపద జాతర' కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ ను నిర్వాహకులు ఆహ్వానించారు. తెలంగాణ జానపద పరిశ్రమ ఆధ్వర్యంలో ఈ వేడుకను సిరిసిల్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించనున్నారు.ఈ మేరకు తెలంగాణ జానపద పరిశ్రమ రాష్ట్ర అధ్యక్షుడు పత్తిపాటి రమణాకర్, ఇతర కార్యవర్గ సభ్యులతో కలిసి కేటీఆర్‌ను కలుసుకొని ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ కళాకారులతో ఆత్మీయంగా ముచ్చటించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను, జానపద కళలను కాపాడటంలో కళాకారులు చేస్తున్న కృషిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ముఖ్యంగా, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో జానపద కళాకారులు తమ పాటలు, ప్రదర్శనలతో ప్రజల్లో చైతన్యం నింపారని, మలిదశ ఉద్యమంలో వారి పాత్ర ఎంతో కీలకమని కేటీఆర్ గుర్తుచేశారు.

మరో 30 ఏళ్లు మీకు

అధికారం రాదు..

రాహుల్‌పై అమిత్ షా ఫైర్

02

బీసీ కులగణనలో తప్పులుంటే

సరిచేస్తాం..

సీఎం రేవంత్ కీలక ప్రకటన

-వివరాలు నమోదు కానివారు ప్రభుత్వానికి తెలియజేయాలని సూచన

-వచ్చే కేబినెట్‌లో కులగణన లెక్కలపై చర్చ ముదిరాజ్‌లను బీసీ

-ఏలో చేర్చే అంశాన్ని పరిశీలిస్తామని హామీ

-ముదిరాజ్ నాయకులకు మరిన్ని అవకాశాలు కల్పిస్తామని హామీ

2 లో

డిండికి నీటి తరలింపు ఆపండి

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి పాలమూరు నేతల విజ్ఞప్తి

-డిండి ప్రాజెక్టుకు పాలమూరు నుంచి నీటి తరలింపును ఆపాలని విజ్ఞప్తి

-మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో సమావేశమైన మహబూబ్‌నగర్ నేతలు

-ప్రస్తుత విధానంతో పాలమూరు ఆయకట్టుకు నష్టం తప్పదని ఆందోళన

02

బీసీ కులగణనలో తప్పులుంటే

మొదటిపేజీ తరువాయి

బీసీ కులగణనలో తమ వివరాలు నమోదు కాలేదని భావించే వారు ముందుకొస్తే లెక్కలను సరిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. అవసరమైతే బీసీ జనాభా లెక్కలను సవరించి, జాబితాలోకి రాని వారిని చేర్చుతామని స్పష్టం చేశారు. బీసీ వర్గాలకు సామాజిక న్యాయం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకల్లో సీఎం పాల్గొని మాట్లాడారు. వందేళ్లలో ఎవరూ చేయని సాహసం తమ ప్రభుత్వం చేసిందని, ఏడాదిలోనే కులగణన పూర్తి చేసి తొలిసారిగా బీసీల జనాభా లెక్కలను తేల్చామని అన్నారు. ఏ కులం వారైనా తమ జనాభా తక్కువగా నమోదైందని భావిస్తే సంబంధిత వివరాలు అందించాలని సూచించారు. వచ్చే కేబినెట్ సమావేశంలో ఈ అంశంపై చర్చించి లెక్కలను మరింత పక్కాగా చేస్తామని వెల్లడించారు. తనకు అవకాశం ఉంటే తన కుర్చీ చుట్టూ బలహీనవర్గాలను కూర్చోబెట్టుకోవాలన్నదే తన ఆలోచన అని రేవంత్ రెడ్డి అన్నారు. ముదిరాజ్‌లను ప్రస్తుతం బీసీ–డీ జాబితా నుంచి బీసీ–ఏలోకి మార్చాలన్న డిమాండ్‌పైనా సీఎం స్పందించారు. ఈ అంశంపై ముదిరాజ్ నాయకులు న్యాయ నిపుణులను సంప్రదించి, ఉన్న అవకాశాలను పరిశీలించాలని సూచించారు. గంగపుత్రుల్లో ఉన్న అపోహలను కూడా తెలుసుకోవాలని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముదిరాజ్ సామాజికవర్గానికి చెందిన పలువురికి పదవులు కల్పించామని, మిగిలిన నాయకులకు కూడా త్వరలో అవకాశాలు వస్తాయని హామీ ఇచ్చారు. తన పనితీరుపై మాట్లాడుతూ పరోక్షంగా గత సీఎం కేసీఆర్‌ను ఉద్దేశించి విమర్శలు చేశారు. తనకు ఇంకా వయసు, ఓపిక ఉన్నాయని, తాను ఫామ్‌హౌస్‌లో పడుకునే రకాన్ని కాదని వ్యాఖ్యానించారు. పండుగ సాయన్న జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తామని సీఎం ప్రకటించారు. పండుగ సాయన్న కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. దొడ్డి కొమురయ్య, పండుగ సాయన్న విగ్రహాలను ట్యాంక్‌బండ్ సమీపంలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. బలహీనవర్గాలకు సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

మరో 30 ఏళ్లు మీకు

అధికారం రాదు..

రాహుల్‌పై అమిత్ షా ఫైర్

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ మంజీరా అక్టోబర్ 22

సోరోస్ నుంచి క్లాసులు తీసుకునేందుకే రాహుల్ విదేశాలకు వెళ్లారన్న సంబిత్ పాత్రా నిరసనలు కాదు.. గెలిచిన చోట ప్రణాళికలు చూపాలని విపక్షాలకు షా హితవుప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలో ఉండగా, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆయనపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మరో మూడు దశాబ్దాల పాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాదని జోస్యం చెప్పారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ పై ఇండియా కూటమి దేశవ్యాప్త నిరసనలు చేపట్టిన తరుణంలో రాహుల్ విదేశాల్లో ఉండటాన్ని బీజేపీ లక్ష్యంగా చేసుకుంది. ఢిల్లీలో యమునా నది ప్రక్షాళనకు సంబంధించిన రూ. 8,941 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించిన అనంతరం అమిత్ షా ప్రసంగించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీని ఉద్దేశిస్తూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. "నేను మాట్లాడేది మీకు వినబడదని నాకు తెలుసు, మీరు ఎక్కడో విదేశాల్లో కూర్చున్నారు. ఎందుకు వెళ్లారో కూడా చెప్పరు, అది మీ వ్యక్తిగత విషయం.. కానీ ఢిల్లీకి తిరిగి వచ్చాక నా మాట వినండి, మరో 30 ఏళ్ల పాటు మీ వంతు రాదు" అని అమిత్ షా చురకలంటించారు. ప్రస్తుతం రాహుల్ గాంధీ నాలుగు రోజుల పర్యటన నిమిత్తం వియత్నాంలో ఉన్నట్లు సమాచారం. ఎన్నికల ప్రక్రియలో అవకతవకలు జరిగాయని, దీనిలో జ్ఞానేశ్ కుమార్ పాత్ర ఉందని ఆరోపిస్తూ ఇండియా కూటమి పార్టీలు ఆందోళనలు చేస్తున్న సమయంలో రాహుల్ విదేశీ పర్యటనకు వెళ్లడంపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. ఢిల్లీలో నిరసనల్లో అబద్ధాలు చెప్పి అలసిపోయి, రాహుల్ విహారయాత్రకు వెళ్లారని బీజేపీ ఎద్దేవా చేసింది. ఆయన వియత్నాం విమానంలో ఉన్నట్లుగా చెబుతున్న ఒక వీడియోను 'ఎక్స్'లో షేర్ చేస్తూ.. "రాహుల్ గాంధీ విదేశీ పర్యటనల వెనుక ఉన్న అజెండా ఏమిటి?" అని ప్రశ్నించింది. ఇదే అంశంపై బీజేపీ నేత సంబిత్ పాత్రా మాట్లాడుతూ.. పాలన మార్పునకు కుట్ర పన్నుతున్నారని, జార్జ్ సోరోస్ నుంచి క్లాసులు తీసుకోవడానికే రాహుల్ విదేశాలకు వెళ్లారని ఆరోపించారు. కాంగ్రెస్ నేత విరామం కోసం విదేశాలకు వెళుతున్నారా? లేక తన అరాచక సహాయకారులను కలవడానికి వెళుతున్నారా? అని మరో బీజేపీ నేత ప్రదీప్ భండారీ ప్రశ్నించారు. ఈ సందర్భంగా విపక్షాల ఓట్ల దొంగతనం ఆరోపణలను కూడా అమిత్ షా తిప్పికొట్టారు. చాలా రాష్ట్రాల్లో దశాబ్దాలుగా ప్రతిపక్షాలు అధికారంలో లేకుండా పోయాయని గుర్తుచేశారు. "నిరసనలు, ప్రదర్శనలతో ఏమీ సాధించలేరు. మీరు ఎక్కడైతే ఎన్నికయ్యారో అక్కడ ప్రజల కోసం ప్రణాళికలు తీసుకురండి" అని విపక్షాలకు హితవు పలికారు.

తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం

మొదటిపేజీ తరువాయి

అలాగే, ఏటా ఈ ధరల పరిమితిపై 5 శాతం పెంపునకు కూడా ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. వాహనాల కొనుగోలును కేంద్ర ప్రభుత్వానికి చెందిన "గవర్నమెంట్ ఈ–మార్కెట్‌ప్లేస్" పోర్టల్ ద్వారానే చేపట్టాలని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. కొనుగోలు చేసే వాహనాలు తప్పనిసరిగా భారత్ స్టేజ్– ఉద్గార ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలి. మంత్రులకు కేటాయించే వాహనాలను తమిళనాడు ప్రభుత్వం తన పేరుపైనే కొనుగోలు చేస్తుంది. స్పీకర్, ఇతర శాసనసభ్యుల వాహనాల కొనుగోలు ప్రక్రియను అసెంబ్లీ సచివాలయం పర్యవేక్షిస్తుంది. మంత్రులు తమ పదవీకాలం ముగిసినప్పుడు, అనర్హత వేటుకు గురైనప్పుడు లేదా ఇతర కారణాలతో పదవిని కోల్పోయినప్పుడు తమకు కేటాయించిన వాహనాలను ప్రభుత్వానికి తిరిగి అప్పగించాల్సి ఉంటుంది. స్పీకర్, ఇతర ఉన్నత స్థాయి ప్రజాప్రతినిధులకు కూడా ఇదే నిబంధన వర్తిస్తుంది. అయితే, సాధారణ ఎమ్మెల్యేలు తమకు కేటాయించిన వాహనాల నిర్వహణ, మరమ్మతులు, ఇంధనం, డ్రైవర్ వేతనాల ఖర్చును వారికి చెల్లించే వాహన భత్యం నుంచే భరించాల్సి ఉంటుంది. ప్రజాప్రతినిధుల వాహన అర్హతలు, కొనుగోలు ప్రక్రియ, పరిపాలనా బాధ్యతలపై స్పష్టతనిస్తూ పబ్లిక్ డిపార్ట్‌మెంట్ సెక్రటరీ ఇ. సుందరవల్లి ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే, ఏటా ఈ ధరల పరిమితిపై 5 శాతం పెంపునకు కూడా ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. వాహనాల కొనుగోలును కేంద్ర ప్రభుత్వానికి చెందిన "గవర్నమెంట్ ఈ–మార్కెట్‌ప్లేస్" పోర్టల్ ద్వారానే చేపట్టాలని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. కొనుగోలు చేసే వాహనాలు తప్పనిసరిగా భారత్ స్టేజ్– ఉద్గార ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలి. మంత్రులకు కేటాయించే వాహనాలను తమిళనాడు ప్రభుత్వం తన పేరుపైనే కొనుగోలు చేస్తుంది. స్పీకర్, ఇతర శాసనసభ్యుల వాహనాల కొనుగోలు ప్రక్రియను అసెంబ్లీ సచివాలయం పర్యవేక్షిస్తుంది. మంత్రులు తమ పదవీకాలం ముగిసినప్పుడు, అనర్హత వేటుకు గురైనప్పుడు లేదా ఇతర కారణాలతో పదవిని కోల్పోయినప్పుడు తమకు కేటాయించిన వాహనాలను ప్రభుత్వానికి తిరిగి అప్పగించాల్సి ఉంటుంది. స్పీకర్, ఇతర ఉన్నత స్థాయి ప్రజాప్రతినిధులకు కూడా ఇదే నిబంధన వర్తిస్తుంది. అర్హతలు, కొనుగోలు ప్రక్రియ, పరిపాలనా బాధ్యతలపై స్పష్టతనిస్తూ పబ్లిక్ డిపార్ట్‌మెంట్ సెక్రటరీ ఇ. సుందరవల్లి ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఇతర శాసనసభ్యుల వాహనాల కొనుగోలు ప్రక్రియను అసెంబ్లీ సచివాలయం పర్యవేక్షిస్తుంది. మంత్రులు తమ పదవీకాలం ముగిసినప్పుడు, అనర్హత వేటుకు గురైనప్పుడు లేదా ఇతర కారణాలతో పదవిని కోల్పోయినప్పుడు తమకు కేటాయించిన వాహనాలను ప్రభుత్వానికి తిరిగి అప్పగించాల్సి ఉంటుంది. స్పీకర్, ఇతర ఉన్నత స్థాయి ప్రజాప్రతినిధులకు కూడా ఇదే నిబంధన వర్తిస్తుంది. అయితే, సాధారణ ఎమ్మెల్యేలు తమకు కేటాయించిన వాహనాల నిర్వహణ, మరమ్మతులు, ఇంధనం, డ్రైవర్ వేతనాల ఖర్చును వారికి చెల్లించే వాహన భత్యం నుంచే భరించాల్సి ఉంటుంది. ప్రజాప్రతినిధుల వాహన అర్హతలు, కొనుగోలు ప్రక్రియ, పరిపాలనా బాధ్యతలపై స్పష్టతనిస్తూ పబ్లిక్ డిపార్ట్‌మెంట్ సెక్రటరీ ఇ. సుందరవల్లి ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.

డిండికి నీటి తరలింపు

మొదటిపేజీ తరువాయి

డిండి ప్రాజెక్టుకు పాలమూరు ప్రాంతం నుంచి నీటిని తరలించే ప్రతిపాదనను తక్షణమే విరమించుకోవాలని మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో సమావేశమై వారు తమ ఆందోళనను వ్యక్తం చేశారు. ఈ బృందంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, సీనియర్ నేత జానా రెడ్డితో పాటు పలువురు స్థానిక ఎమ్మెల్యేలు ఉన్నారు. సుమారు గంటన్నర పాటు సుదీర్ఘంగా సాగిన ఈ సమావేశంలో, డిండి ప్రాజెక్టుకు సంబంధించిన వివిధ అంశాలను నేతలు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. తాము డిండి ప్రాజెక్టుకు నీటి సరఫరా చేయడాన్ని వ్యతిరేకించడం లేదని, అయితే ప్రస్తుతం అందుబాటులో ఉన్న వనరుల నుంచి నీటిని మళ్లిస్తే పాలమూరు ఆయకట్టుకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని వారు వివరించారు. కావున, ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా డిండి ప్రాజెక్టుకు నీటిని తరలించే అంశాన్ని పరిశీలించాలని వారు ప్రభుత్వానికి సూచించారు. పాలమూరు నేతలు వ్యక్తం చేసిన అభ్యంతరాలను, అభిప్రాయాలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సావధానంగా ఆలకించారు. ఈ విషయంపై సంబంధిత అధికారులతో సమగ్రంగా సమీక్షించి, అన్ని వర్గాలకు ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. తమ ప్రాంత ప్రయోజనాలను కాపాడాలన్న విజ్ఞప్తిపై ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని ఈ సందర్భంగా నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు.

నోబెల్' రాలేదని అసంతృప్తి.. ఇప్పుడు 'పులిట్జర్' పైన కూడా!

మొదటిపేజీ తరువాయి

దక్షిణ కరోలినాలో బుధవారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. పెండిల్టన్‌లోని టీ. ఈడీ గారిసన్ అరేనాలో జరిగిన సభలో ట్రంప్ మీడియాపై విమర్శలు గుప్పించారు. రష్యా దర్యాప్తునకు సంబంధించిన కథనాలకు పులిట్జర్ అవార్డులు అందుకున్న జర్నలిస్టులను లక్ష్యంగా చేసుకున్నారు. వారి కథనాలు తప్పుల తడకగా ఉన్నాయని ఆరోపించారు. ఆ అవార్డులు అందుకున్నవారికి అవి దక్కాల్సింది కాదని వ్యాఖ్యానించారు. తనకు నోబెల్ శాంతి బహుమతి రాలేదని, పులిట్జర్ కూడా ఇవ్వలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. తన రచనలకుగానూ తనకు పులిట్జర్ రావాల్సిందని అన్నారు. ట్రంప్ వ్యాఖ్యలపై సామాజిక మాధ్యమాల్లో పలువురు వ్యంగ్యాస్త్రాలు సంధించారు. రచనా నైపుణ్యంపై ఆయన చేసిన వాదనను ప్రశ్నించారు. ఇంగ్లిష్‌లో ఆయన మాట్లాడే తీరును ప్రస్తావిస్తూ సెటైర్లు వేశారు. పులిట్జర్ కోరుకోవడంపై కొందరు ఎగతాళి చేస్తూ పోస్టులు పెట్టారు. 2026 పులిట్జర్ పురస్కారాల్లో ట్రంప్ ప్రభుత్వం, దాని విధానాలపై వచ్చిన కథనాలకు కూడా గుర్తింపు లభించింది. ఫెడరల్ ప్రభుత్వ విభాగాల్లో మార్పులు, ఉద్యోగాల కోతల ప్రభావంపై కథనాలకుగానూ వాషింగ్టన్ పోస్ట్ అవార్డు అందుకుంది. జెఫ్రీ ఎప్‌స్టీన్ నెట్‌వర్క్‌కు సంబంధించిన న్యాయశాఖ ఫైళ్ల విడుదలకు దోహదపడిన పరిశోధనాత్మక కథనాలకు వాల్ స్ట్రీట్ జర్నల్‌కు గుర్తింపు దక్కింది. షికాగోలో ట్రంప్ ప్రభుత్వం చేపట్టిన కఠిన వలసల నిర్బంధ చర్యలపై కథనాలకు షికాగో ట్రిబ్యూన్‌కు అవార్డు దక్కింది.

ప్రకృతితో ఘర్షణ వద్దు.. విపత్తులను తప్పించలేం: 'అలయ్ బలయ్'లో

-హైదరాబాద్‌లో ఘనంగా జరిగిన అలయ్ బలయ్ వేడుకలు

-ప్రకృతితో మమేకమై జీవించాలని సూచించిన వెంకయ్యనాయుడు

-రాజకీయాలకు అతీతంగా హాజరైన వివిధ పార్టీల నేతలు

-'నషా ముక్త్ భారత్ - వికసిత్ భారత్' ఇతివృత్తంతో కార్యక్రమం

-ఐక్యతను చాటిన సాంస్కృతిక సమ్మేళనమని వక్తుల ప్రశంస

తెలంగాణ మంజీరా అక్టోబర్ 22

ప్రకృతితో సామరస్యంగా జీవించడం అత్యంత ఆవశ్యకమని, ప్రకృతి వైపరీత్యాలను నివారించడం సాధ్యం కాదని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన 'అలయ్ బలయ్' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన గుర్తుచేశారు. రాజకీయాలకు అతీతంగా ప్రజల మధ్య ఐక్యతను, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించే గొప్ప వేదిక 'అలయ్ బలయ్' అని ఆయన కొనియాడారు. ప్రతి సంవత్సరం దసరా పండుగ అనంతరం హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ సారథ్యంలో ఈ సాంస్కృతిక సమ్మేళనం జరుగుతోంది. ఈ వేడుకలో బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఐ, సీపీఎం సహా పలు రాజకీయ పార్టీల నేతలు పాల్గొని సమైక్యతను చాటారు. తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, పంజాబ్ గవర్నర్ గులాబ్ చంద్ కటారియా, కేంద్ర మంత్రి ప్రకృతితో సామరస్యంగా జీవించడం అత్యంత ఆవశ్యకమని, ప్రకృతి వైపరీత్యాలను నివారించడం సాధ్యం కాదని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన 'అలయ్ బలయ్' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన గుర్తుచేశారు. రాజకీయాలకు అతీతంగా ప్రజల మధ్య ఐక్యతను, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించే గొప్ప వేదిక 'అలయ్ బలయ్' అని ఆయన కొనియాడారు. ప్రతి సంవత్సరం దసరా పండుగ అనంతరం హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ సారథ్యంలో ఈ సాంస్కృతిక సమ్మేళనం జరుగుతోంది. ఈ వేడుకలో బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఐ, సీపీఎం సహా పలు రాజకీయ పార్టీల నేతలు పాల్గొని సమైక్యతను చాటారు. తెలంగాణ గ కిషన్ రెడ్డి మాట్లాడుతూ, లౌకిక దేశంలో ఏ మతాన్ని, పండుగను తక్కువ చేసి చూడకూడదని పేర్కొన్నారు. 'వికసిత్ భారత్' సాధనను దేశ ప్రజలందరూ తమ ఉమ్మడి జాతీయ లక్ష్యంగా మలుచుకోవాలని బండారు దత్తాత్రేయ పిలుపునిచ్చారు. కులమతాలకు, రాజకీయాలకు, ప్రాంతీయ భేదాలకు అతీతంగా ఈ కార్యక్రమం నిలుస్తుందని అలయ్ బలయ్ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్, దత్తాత్రేయ కుమార్తె బండారు విజయలక్ష్మి తెలిపారు. 'నషా ముక్త్ భారత్ – వికసిత్ భారత్' (మత్తుపదార్థాల రహిత – అభివృద్ధి చెందిన భారతదేశం) అనే ఇతివృత్తంతో ఈ ఏడాది అలయ్ బలయ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకలో తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే జానపద కళారూపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి ఆహూతులను అలరించాయి.– అభివృద్ధి చెందిన భారతదేశం) అనే ఇతివృత్తంతో ఈ ఏడాది అలయ్ బలయ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకలో తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే జానపద కళారూపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి ఆహూతులను అలరించాయి.

అందుకే కేటీఆర్ గడ్డం పెంచుతున్నారట.. బీజేపీ ఎంపీ అర్వింద్ సెటైర్లు!

తెలంగాణ మంజీరా అక్టోబర్ 22

గడ్డం పెంచుకుంటే ముఖ్యమంత్రి అవుతారని ఎవరో చెప్పడంతోనే కేటీఆర్ అలా చేస్తున్నారని వ్యంగ్యాస్త్రాలుగతంలో కేసీఆర్ పాత సచివాలయానికి వెళ్తే ఓడిపోతారని ఎవరో చెప్పడంతో కొత్త సచివాలయం నిర్మించారని వ్యాఖ్యకేటీఆర్ గడ్డం పెరుగుతుందేమో కానీ సీఎం మాత్రం కాలేరంటూ అర్వింద్ ఎద్దేవా2028లో తెలంగాణలో కాషాయ సునామీ ఖాయమన్న అర్వింద్రేవంత్‌రెడ్డిపై హైకమాండ్ అసంతృప్తిగా ఉందని వ్యాఖ్యతెలంగాణలో బీజేపీ మౌనంగా ఉందన్న ప్రచారాన్ని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ తోసిపుచ్చారు. 2028 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో కాషాయ సునామీ ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ గెలుపు కోసం తెరవెనుక పనులు జరుగుతున్నాయని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో ఏ పార్టీతోనూ పొత్తు లేకుండానే విజయం సాధిస్తామని అన్నారు. గురువారం నిజామాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు పరస్పరం కాపాడుకుంటున్నారని అర్వింద్ ఆరోపించారు. రాష్ట్రంలో ఈ రెండు పార్టీల మధ్య పొత్తు చర్చలు జరుగుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ హైకమాండ్ సీఎం రేవంత్‌రెడ్డిపై అసంతృప్తితో ఉందని, బీఆర్ఎస్‌తో పొత్తు ద్వారా ఆయనను పదవి నుంచి తప్పించే ఆలోచనలో ఉందని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ప్రాజెక్టు బీఆర్ఎస్ పాలనలో అవినీతికి వేదికగా మారిందని అర్వింద్ విమర్శించారు. గతంలో లక్షల కోట్లు దోచుకున్నారంటూ ఆరోపణలు ఎదుర్కొన్న బీఆర్ఎస్‌కు ప్రజలు మళ్లీ ఎందుకు ఓటేస్తారని ప్రశ్నించారు. సోషల్ మీడియాలో పెయిడ్ ప్రచారాలు చేయించుకుంటూ ఆ పార్టీ గొప్పలు చెప్పుకుంటోందని విమర్శించారు. త్వరలో పత్రికలు, టీవీ ఛానళ్లు, సోషల్ మీడియా వేదికలపై బీజేపీ మరింత దూకుడుగా వ్యవహరిస్తుందని చెప్పారు. తమ ప్రశ్నలకు బీఆర్ఎస్ సమాధానం చెప్పాల్సి వస్తుందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ కనుమరుగవుతుందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్‌ను ఎవరూ ఓడించాల్సిన అవసరం లేదని, ఆ పార్టీనే కనుమరుగవుతుందని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గడ్డం పెంచడంపైనా అర్వింద్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. గడ్డం పెంచుకుంటే ముఖ్యమంత్రి అవుతారని ఎవరో చెప్పడంతోనే కేటీఆర్ అలా చేస్తున్నారేమోనని సెటైర్ వేశారు. గతంలో కేసీఆర్ పాత సచివాలయానికి వెళ్తే ఓడిపోతారని ఎవరో చెప్పడంతో కొత్త సచివాలయం నిర్మించారని, అయినా ఎన్నికల్లో గెలవలేకపోయారని అన్నారు. ముఖ్యమంత్రి కావాలనే ఆశతో గడ్డం పెంచుకోవడం కేటీఆర్‌తోనే మొదలుకాలేదని, గతంలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కూడా గడ్డం పెంచారని గుర్తుచేశారు. ఆయన గడ్డం పెరిగిందే తప్ప కాంగ్రెస్ పార్టీ బలపడలేదని వ్యాఖ్యానించారు. కేటీఆర్ గడ్డం పెరుగుతుందేమో కానీ సీఎం మాత్రం కాలేరంటూ అర్వింద్ ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఈ రెండు పార్టీల మధ్య పొత్తు చర్చలు జరుగుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ హైకమాండ్ సీఎం రేవంత్‌రెడ్డిపై అసంతృప్తితో ఉందని, బీఆర్ఎస్‌తో పొత్తు ద్వారా ఆయనను పదవి నుంచి తప్పించే ఆలోచనలో ఉందని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ప్రాజెక్టు బీఆర్ఎస్ పాలనలో అవినీతికి వేదికగా మారిందని అర్వింద్ విమర్శించారు. గతంలో లక్షల కోట్లు దోచుకున్నారంటూ ఆరోపణలు ఎదుర్కొన్న బీఆర్ఎస్‌కు ప్రజలు మళ్లీ ఎందుకు ఓటేస్తారని ప్రశ్నించారు. సోషల్ మీడియాలో పెయిడ్ ప్రచారాలు చేయించుకుంటూ ఆ పార్టీ గొప్పలు చెప్పుకుంటోందని విమర్శించారు. త్వరలో పత్రికలు, టీవీ ఛానళ్లు, సోషల్ మీడియా వేదికలపై బీజేపీ మరింత దూకుడుగా వ్యవహరిస్తుందని చెప్పారు. తమ ప్రశ్నలకు బీఆర్ఎస్ సమాధానం చెప్పాల్సి వస్తుందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ కనుమరుగవుతుందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్‌ను ఎవరూ ఓడించాల్సిన అవసరం లేదని, ఆ పార్టీనే కనుమరుగవుతుందని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గడ్డం పెంచడంపైనా అర్వింద్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. గడ్డం పెంచుకుంటే ముఖ్యమంత్రి అవుతారని ఎవరో చెప్పడంతోనే కేటీఆర్ అలా చేస్తున్నారేమోనని సెటైర్ వేశారు. గతంలో కేసీఆర్ పాత సచివాలయానికి వెళ్తే ఓడిపోతారని ఎవరో చెప్పడంతో కొత్త సచివాలయం నిర్మించారని, అయినా ఎన్నికల్లో గెలవలేకపోయారని అన్నారు. ముఖ్యమంత్రి కావాలనే ఆశతో గడ్డం పెంచుకోవడం కేటీఆర్‌తోనే మొదలుకాలేదని, గతంలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కూడా గడ్డం పెంచారని గుర్తుచేశారు. ఆయన గడ్డం పెరిగిందే తప్ప కాంగ్రెస్ పార్టీ బలపడలేదని వ్యాఖ్యానించారు. కేటీఆర్ గడ్డం పెరుగుతుందేమో కానీ సీఎం మాత్రం కాలేరంటూ అర్వింద్ ఎద్దేవా చేశారు.

హైదరాబాద్‌లో ఫార్చ్యూనర్ బీభత్సం.. ముందున్న కారును ఢీకొట్టడంతో ఇద్దరికి గాయాలు

హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం-అతివేగంతో వచ్చి కారును ఢీకొట్టిన ఫార్చ్యూనర్

తెలంగాణ మంజీరా అక్టోబర్ 22

హైదరాబాద్ నగర శివారులోని పీర్జాదిగూడలో గురువారం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. అతివేగంతో దూసుకొచ్చిన ఓ టయోటా ఫార్చ్యూనర్ కారు, తన ముందు వెళుతున్న మరో కారును వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ముందున్న కారు బోల్తా పడగా, అదుపుతప్పిన ఫార్చ్యూనర్ రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. ఆ ధాటికి విద్యుత్ స్తంభం విరిగి నేరుగా వాహనంపైనే పడటంతో కారు తీవ్రంగా దెబ్బతింది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. హైదరాబాద్–వరంగల్ జాతీయ రహదారిపై ఉప్పల్–నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పిల్లర్ నంబర్ 57 సమీపంలోని ఒక పెట్రోల్ బంక్ వద్ద గురువారం ఉదయం ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ఫార్చ్యూనర్ కారు వెనుక నుంచి అతివేగంతో వచ్చి ఢీకొట్టడంతో, ముందున్న వాహనం అదుపుతప్పి పల్టీలు కొడుతూ రోడ్డు డివైడర్ వైపు దూసుకెళ్లింది. అదే సమయంలో ఫార్చ్యూనర్ వాహనం రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద తీవ్రతకు స్తంభం విరిగి ఫార్చ్యూనర్ ముందు భాగంపై పడటంతో వాహనం నుజ్జునుజ్జయింది. ఈ ప్రమాదంలో వాహనాల్లో ప్రయాణిస్తున్న వారికి గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. ఈ ప్రమాదానికి సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయిహైదరాబాద్ నగర శివారులోని పీర్జాదిగూడలో గురువారం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. అతివేగంతో దూసుకొచ్చిన ఓ టయోటా ఫార్చ్యూనర్ కారు, తన ముందు వెళుతున్న మరో కారును వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ముందున్న కారు బోల్తా పడగా, అదుపుతప్పిన ఫార్చ్యూనర్ రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. ఆ ధాటికి విద్యుత్ స్తంభం విరిగి నేరుగా వాహనంపైనే పడటంతో కారు తీవ్రంగా దెబ్బతింది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. హైదరాబాద్–వరంగల్ జాతీయ రహదారిపై ఉప్పల్–నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పిల్లర్ నంబర్ 57 సమీపంలోని ఒక పెట్రోల్ బంక్ వద్ద గురువారం ఉదయం ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ఫార్చ్యూనర్ కారు వెనుక నుంచి అతివేగంతో వచ్చి ఢీకొట్టడంతో, ముందున్న వాహనం అదుపుతప్పి పల్టీలు కొడుతూ రోడ్డు డివైడర్ వైపు దూసుకెళ్లింది. అదే సమయంలో ఫార్చ్యూనర్ వాహనం రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద తీవ్రతకు స్తంభం విరిగి ఫార్చ్యూనర్ ముందు భాగంపై పడటంతో వాహనం నుజ్జునుజ్జయింది. ఈ ప్రమాదంలో వాహనాల్లో ప్రయాణిస్తున్న వారికి గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. ఈ ప్రమాదానికి సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ ఘటనలో ముందున్న కారు బోల్తా పడగా, అదుపుతప్పిన ఫార్చ్యూనర్ రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. ఆ ధాటికి విద్యుత్ స్తంభం విరిగి నేరుగా వాహనంపైనే పడటంతో కారు తీవ్రంగా దెబ్బతింది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. హైదరాబాద్–వరంగల్ జాతీయ రహదారిపై ఉప్పల్–నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పిల్లర్ నంబర్ 57 సమీపంలోని ఒక పెట్రోల్ బంక్ వద్ద గురువారం ఉదయం ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ఫార్చ్యూనర్ కారు వెనుక నుంచి అతివేగంతో వచ్చి ఢీకొట్టడంతో, ముందున్న వాహనం అదుపుతప్పి పల్టీలు కొడుతూ రోడ్డు డివైడర్ వైపు దూసుకెళ్లింది. అదే సమయంలో ఫార్చ్యూనర్ వాహనం రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద తీవ్రతకు స్తంభం విరిగి ఫార్చ్యూనర్ ముందు భాగంపై పడటంతో వాహనం నుజ్జునుజ్జయింది. ఈ ప్రమాదంలో వాహనాల్లో ప్రయాణిస్తున్న వారికి గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. ఈ ప్రమాదానికి సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి

ప్రకృతి వైపరిత్యమే... మనకు శాపమా..?



-నీటి బిందువే జీవనాధారం..!

-నీటి చుక్కే.. రేపటి జీవనానికి రక్ష..!

-నీరు ఉంటేనే జీవం.. నీటిని కాపాడితేనే భవిష్యత్తు!

-ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొందాం.. నీటిని ఆదా చేద్దాం!

-వర్షాభావ పరిస్థితులపై ముందస్తు జాగ్రత్తలు అవసరం

-ప్రతి నీటి చుక్కను ఒడిసిపట్టి భవిష్యత్తును కాపాడుకుందాం

-నీటి సంరక్షణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి

జహీరాబాద్, తెలంగాణ మంజీరా న్యూస్ :

ప్రకృతి వైపరీత్యాలు, వాతావరణ మార్పులు, వర్షపాతంలో హెచ్చుతగ్గులు మానవ జీవనంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎల్‌నినో ప్రభావంపై చర్చ పెరుగుతున్న వేళ నీటి సంరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎల్‌నినో కారణంగా కొన్ని ప్రాంతాల్లో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నప్పటికీ, దాని ప్రభావం అన్ని ప్రాంతాల్లో ఒకేలా ఉండదు. వర్షాలు సమృద్ధిగా కురిసినా, వర్షాభావ పరిస్థితులు ఏర్పడినా నీటిని పొదుపుగా వినియోగించడం ప్రతి ఒక్కరి బాధ్యత.

ఎల్‌నినో అంటే ఏమిటి?

పసిఫిక్ మహాసముద్రంలోని మధ్య, తూర్పు భూమధ్యరేఖ ప్రాంతాల్లో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా మారే వాతావరణ పరిస్థితిని ఎల్‌నినో అంటారు. ఇది ప్రపంచవ్యాప్తంగా గాలుల దిశలు, వర్షపాత సరళులు, ఉష్ణోగ్రతలపై ప్రభావం చూపుతుంది. భారతదేశంలో రుతుపవనాలపై ఎల్‌నినో కొన్ని సందర్భాల్లో ప్రతికూల ప్రభావం చూపవచ్చు. అయితే ఎల్‌నినో ఏర్పడిన ప్రతిసారీ కరువు వస్తుందని చెప్పలేం. ఇతర వాతావరణ పరిస్థితులు కూడా వర్షపాతాన్ని ప్రభావితం చేస్తాయి. అందువల్ల వాతావరణ అంచనాలతో సంబంధం లేకుండా నీటి సంరక్షణకు ముందస్తు చర్యలు చేపట్టడం అవసరం.

నీటి కొరత.. రైతులకు పెను సవాల్

వర్షాలు ఆశించిన స్థాయిలో కురవకపోతే చెరువులు, కుంటలు, జలాశయాల్లో నీటి నిల్వలు తగ్గిపోయే ప్రమాదం ఉంది. భూగర్భ జలమట్టాలు పడిపోతే బోరుబావులపై ఆధారపడే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంటుంది. పంటలకు అవసరమైన నీరు అందకపోతే దిగుబడులు తగ్గి రైతుల ఆదాయంపై ప్రభావం పడవచ్చు. పశువులకు తాగునీరు అందించడం, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా చేయడం కూడా సవాల్‌గా మారవచ్చు. ఈ పరిస్థితులను నివారించాలంటే సంక్షోభం వచ్చిన తర్వాత స్పందించడం కంటే ముందుగానే నీటి నిల్వలు పెంచుకునే చర్యలు చేపట్టడం మేలు.

ప్రతి ఇంట్లో నీటి పొదుపు అవసరం

నీటి సంరక్షణ అనేది ప్రభుత్వాలకే పరిమితమైన కార్యక్రమం కాదు. ప్రతి కుటుంబం తమవంతు బాధ్యతగా భావించాలి. అవసరం లేనప్పుడు కుళాయిలను తెరిచి ఉంచకూడదు. నీటి పైపుల్లో లీకేజీలు ఉంటే వెంటనే మరమ్మతులు చేయించాలి. వాహనాలు శుభ్రం చేయడం, ఇంటి పరిసరాలను కడగడం వంటి పనులకు సాధ్యమైనంత తక్కువ నీటిని వినియోగించాలి. కూరగాయలు కడిగిన నీటిని మొక్కలకు ఉపయోగించుకోవచ్చు. ఇళ్లలో వర్షపు నీటిని ఒడిసిపట్టేందుకు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలి. చిన్నచిన్న పొదుపు చర్యలే భవిష్యత్తులో పెద్ద నీటి సంక్షోభాన్ని నివారించేందుకు దోహదపడతాయి.

వ్యవసాయంలో నీటి వినియోగంపై అవగాహన

నీటి కొరతను ఎదుర్కొనేందుకు రైతులు పంటలకు అవసరమైన మేరకే నీటిని వినియోగించే పద్ధతులను అనుసరించాలి. సాధ్యమైన చోట బిందు, తుంపర సేద్యాన్ని ప్రోత్సహించాలి. నేలలో తేమను కాపాడే పద్ధతులు పాటించాలి. ప్రాంతానికి అనుకూలమైన, తక్కువ నీటితో సాగు చేయగల పంటల ఎంపికపై వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకోవాలి. చెరువులు, కుంటలు, కాలువల్లో అవసరమైన పూడికతీత పనులు చేపట్టి నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచాలి. వర్షపు నీరు వృథాగా ప్రవహించకుండా పొలాల్లో నిల్వ ఉండేలా చర్యలు తీసుకోవాలి. వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా చేయడం ద్వారా భూగర్భ జలాలను పెంపొందించుకోవచ్చు.

గ్రామాల స్థాయిలో సమష్టి కార్యాచరణ

గ్రామపంచాయతీలు, స్థానిక సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో నీటి సంరక్షణ కార్యక్రమాలు చేపట్టాలి. పాడైపోయిన నీటి పైపుల మరమ్మతులు, చెరువుల పరిరక్షణ, ఇంకుడు గుంతల నిర్మాణం, చెట్ల పెంపకం వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. తాగునీటి వనరులు కలుషితం కాకుండా కాపాడాలి. గ్రామాల్లో నీటి వృథాను అరికట్టేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ప్రజలకు అవగాహన కల్పించాలి.
వర్షాకాలంలో కురిసే నీటిని సాధ్యమైనంత ఎక్కువగా నిల్వ చేసుకునేలా ప్రణాళికలు రూపొందించాలి. చెరువులు, కుంటలు, కాలువలు ఆక్రమణలకు గురికాకుండా వాటిని పరిరక్షించాలి. గ్రామాల్లో నీటి లభ్యత, వినియోగంపై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తే భవిష్యత్తులో ఎదురయ్యే ఇబ్బందులను కొంతవరకు తగ్గించవచ్చు.

నేటి నీటి పొదుపే.. రేపటి భద్రత

నీరు ప్రకృతి ప్రసాదించిన అమూల్యమైన వనరు. దానిని వృథా చేయడం అంటే భవిష్యత్తు తరాల అవసరాలను నిర్లక్ష్యం చేయడమే. ఎల్‌నినో ప్రభావం ఎంతవరకు ఉంటుందనే అంచనాలు మారవచ్చు. కానీ నీటి అవసరం మాత్రం ఎప్పటికీ ఉంటుంది. వర్షాలు తగ్గినప్పుడు నీటి పొదుపు చర్యలను మరింత కఠినంగా పాటించాలి. వర్షాలు సమృద్ధిగా కురిసినప్పుడే నీటిని నిల్వ చేసుకోవడం, భూగర్భ జలాలను పెంపొందించడం, నీటి వనరులను పరిరక్షించడం ద్వారా భవిష్యత్తు అవసరాలకు భరోసా కల్పించవచ్చు. అనిసజ్జాపూర్, కొత్త కాపు. గోవర్ధన్ రెడ్డి.వర్షాలు తగ్గినప్పుడు నీటి పొదుపు చర్యలను మరింత కఠినంగా పాటించాలి.

మాజీ మంత్రి హరీశ్ రావుకు దసరా శుభాకాంక్షలు

ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

మాజీ మంత్రివర్యులు, బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు కు దసరా సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆప్యాయంగా పలకరించుకుని, ఆలింగనం చేసుకున్నారు. దసరా పండుగ ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, సౌభాగ్యాలను తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు , ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్ లు కార్యకర్తలు ఉన్నారు.

ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలలో అందరు అర్హులు

జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ ఫ్లాగ్ డే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులు, పోలీసు సిబ్బంది, ప్రజల్లో సృజనాత్మకతను ప్రోత్సహించడంతో పాటు పోలీసు సేవలు, ప్రజా భద్రతపై అవగాహన కల్పించేందుకు వివిధ పోటీలు నిర్వహించడం జరుగుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనాలని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అన్నారు. విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలు, 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు, డిగ్రీ ఆపై చదువుతున్న విద్యార్థులకు ఇంగ్లీష్, తెలుగు, ఉర్దు భాషల్లో వ్యాసరచన పోటీల వ్యాసం 500 పదాలకు మించకూడదని, దుర్వినియోగాన్ని అరికట్టడంలో పోలీసుల పాత్ర తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో పాత్ర ఆసక్తి గల విద్యార్థులు లింక్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని, తమకు నచ్చిన భాషలో వ్యాసం రాసి, దానిని ఫొటో లేదా పిడిఎఫ్ రూపంలో ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని, ఈ నెల28 వరకు దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర పౌరులు పోలీసు సేవలు, ప్రజా భద్రత, నేరాల నివారణ, కమ్యూనిటీ పోలీసింగ్, పోలీసు అమరవీరుల త్యాగాలు వంటి అంశాలపై గరిష్ఠంగా 3 నిమిషాల నిడివి గల షార్ట్ ఫిల్మ్‌లను రూపొందించి సమర్పించాలని, జిల్లా స్థాయిలో ఉత్తమ మూడు షార్ట్ ఫిల్మ్‌లను రాష్ట్రస్థాయి పోటీలకు పంపించడం జరుగుతుంది. ఎంపికైన వారికి మెరిట్ సర్టిఫికెట్లు అందజేస్తారని వివరించారు. జిల్లా స్థాయిలో అనంతరం రాష్ట్రస్థాయిలో ఫొటోలను ఎంపిక చేసి, మెరిట్ సర్టిఫికెట్లు అందజేస్తారని, ఆసక్తి గల వారు ఈ లింక్ ద్వారా షార్ట్ ఫిల్మ్, ఫొటోగ్రఫీ లు రూపంలో ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.

జిల్లా టీఎన్జీవోస్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

జిల్లా టీఎన్జీవోస్ సంఘం నూతన జిల్లా కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం ఎన్నికల అధికారిగా వ్యవహరించిన సెంట్రల్ యూనియన్ మహిళా ఉపధ్యక్షురాలు నిర్మల రాజకుమారి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించగా, నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు.
ఈ ఎన్నికల్లో జిల్లా టీఎన్జీవోస్ నూతన జిల్లా అధ్యక్షులుగా మహమ్మద్ జావిద్ అలీ, జిల్లా కార్యదర్శిగా వేల్పూరు రవి, అసోసియేట్ అధ్యక్షులుగా వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, కోశాధికారిగా కసిని శ్రీకాంత్, లీగల్ అడ్వైజర్‌గా భాస్కర్, ఉపాధ్యక్షులుగా కృష్ణ, నాగేశ్వరరావు శ్రీకాంత్, విజయలక్ష్మి జాయింట్ సెక్రెటరీలుగా షకీల్, నరసింహారెడ్డి, మోహనప్ప, సుధామణి ఆఫీస్ సెక్రటరీగా సాయికుమార్ స్పోర్ట్స్ సెక్రటరీగా వెంకటేషం – రవికుమార్, మాణిక్యం ఈసీ మెంబర్లుగా విజయ్ కుమార్, మురళీధర్, లక్ష్మి, పుష్పలత, బషీర్, సురేఖ, వినయ్, బాలామణి, శ్యాంసుందర్ ఎన్నికయ్యారు.
ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు మహమ్మద్ జావిద్ అలీ, వేల్పూరు రవి లు మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. జిల్లాలోని వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి సంఘం తరఫున నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఉద్యోగుల సంక్షేమం కోసం సంఘం నాయకులు, సభ్యుల సమన్వయంతో పనిచేస్తామని పేర్కొన్నారు.
నూతన కార్యవర్గం ఉద్యోగుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, వారి హక్కులు, సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పనిచేయాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు. ఏకగ్రీవ ఎన్నిక ద్వారా సంఘం నాయకత్వంపై ఉద్యోగులు ఉంచిన విశ్వాసం స్పష్టమైందని పేర్కొన్నారు. జిల్లా టీఎన్జీవోస్ సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ, ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ముందుండి నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బలరాం, జగన్ పట్టణ బాధ్యులు ప్రమోద్ కుమార్, యాదవ్ రెడ్డి, వెంకట్, మిస్కిన్, దత్తు, నర్సింలు, దుర్గయ్య పాల్గొన్నారు.

తెలంగాణ రక్షణ సేన మానకొండూర్ నియోజకవర్గ జనరల్ సెక్రటరీగా ఎండీ అథహర్

శంకరపట్నం, అక్టోబర్ 22 (ప్రజాసాక్షి):

శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామానికి చెందిన ఎండీ అథహర్ ను తెలంగాణ రక్షణ సేన మానకొండూర్ నియోజకవర్గ జనరల్ సెక్రటరీగా పార్టీ అధ్యక్షురాలు కవిత నియమించినట్లు ప్రకటించారు. ఈ నియామకంతో పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి.పార్టీ విస్తరణ, సంస్థాగత బలోపేతం, ప్రజా సమస్యలపై సమర్థవంతంగా పనిచేయాలనే లక్ష్యంతో ఆయనకు ఈ బాధ్యతలు అప్పగించినట్లు పార్టీ నాయకులు తెలిపారు. నియామకానంతరం ఎండీ అతహర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి కీలక బాధ్యతలు అప్పగించిన పార్టీ అధ్యక్షురాలు కవితకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే మానకొండూర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చిన్మల్ల చైతన్య, జిల్లా అధ్యక్షుడు హరిప్రసాద్, ఎంపీ ఇన్‌ఛార్జ్ లింగంపల్లి నాగరాజుకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ మానకొండూర్ నియోజకవర్గంలో సంస్థను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని చెప్పారు.ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు పార్టీ అభివృద్ధికి, ప్రజాసేవకు అంకితభావంతో పనిచేస్తానని ఎండీ అథహర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఘనంగా బతుకమ్మ సంబరాలు..!

సాంప్రదాయబద్ధంగా బతుకమ్మ వేడుకలు

ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్:

పట్టణంలోని పోతిరెడ్డిపల్లి తనుజ అపార్ట్‌మెంట్స్‌లో కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం బతుకమ్మ పాటలు పాడుతూ, సంప్రదాయ నృత్యాలతో సంబరాలు చేసుకున్నారు. ఈ వేడుకల్లో తనుజ అపార్ట్‌మెంట్స్‌కు చెందిన కుటుంబ సభ్యులు మహేశ్వరి, ప్రభావతి, సుజాత, సరిత, ప్రీతి, లత,సునీత తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. బతుకమ్మ పండుగ మహిళల్లో ఐక్యతను, ఆప్యాయతను పెంపొందించడంతో పాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని వారు పేర్కొన్నారు. పండుగ వాతావరణంలో అపార్ట్‌మెంట్ ప్రాంగణం సందడిగా మారింది.

జిల్లా టీఎన్జీవోస్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

జిల్లా టీఎన్జీవోస్ సంఘం నూతన జిల్లా కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం ఎన్నికల అధికారిగా వ్యవహరించిన సెంట్రల్ యూనియన్ మహిళా ఉపధ్యక్షురాలు నిర్మల రాజకుమారి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించగా, నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

ఈ ఎన్నికల్లో జిల్లా టీఎన్జీవోస్ నూతన జిల్లా అధ్యక్షులుగా మహమ్మద్ జావిద్ అలీ, జిల్లా కార్యదర్శిగా వేల్పూరు రవి, అసోసియేట్ అధ్యక్షులుగా వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, కోశాధికారిగా కసిని శ్రీకాంత్, లీగల్ అడ్వైజర్‌గా భాస్కర్, ఉపాధ్యక్షులుగా కృష్ణ, నాగేశ్వరరావు శ్రీకాంత్, విజయలక్ష్మి జాయింట్ సెక్రెటరీలుగా షకీల్, నరసింహారెడ్డి, మోహనప్ప, సుధామణి ఆఫీస్ సెక్రటరీగా సాయికుమార్ స్పోర్ట్స్ సెక్రటరీగా వెంకటేషం - రవికుమార్, మాణిక్యం ఈసీ మెంబర్లుగా విజయ్ కుమార్, మురళీధర్, లక్ష్మి, పుష్పలత, బషీర్, సురేఖ, వినయ్, బాలామణి, శ్యాంసుందర్ ఎన్నికయ్యారు.

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు మహమ్మద్ జావిద్ అలీ, వేల్పూరు రవి లు మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. జిల్లాలోని వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి సంఘం తరపున నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఉద్యోగుల సంక్షేమం కోసం సంఘం నాయకులు, సభ్యుల సమన్వయంతో పనిచేస్తామని పేర్కొన్నారు.

నూతన కార్యవర్గం ఉద్యోగుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, వారి హక్కులు, సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పనిచేయాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు. ఏకగ్రీవ ఎన్నిక ద్వారా సంఘం నాయకత్వంపై ఉద్యోగులు ఉంచిన విశ్వాసం స్పష్టమైందని పేర్కొన్నారు. జిల్లా టీఎన్జీవోస్ సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ, ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ముందుండి నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బలరాం, జగన్ పట్టణ బాధ్యులు ప్రమోద్ కుమార్, యాదవ్ రెడ్డి, వెంకట్, మిస్కిన్, దత్తు, నర్సింలు, దుర్గయ్య పాల్గొన్నారు.

శివన్నగూడెం ప్రాజెక్టు కోసం నా పోరాటం ఆగదు

-తన గొంతులో ప్రాణం ఉన్నంతవరకు శివన్నగూడెం ప్రాజెక్టును పూర్తి చేయించేందుకు పోరాడుతా వా

-ప్రాజెక్టు నీటితో మునుగోడు నియోజకవర్గ రైతుల కాళ్లు కడుగుతా

-త్వరలో భారీ ధర్నా నిర్వహిస్తాం: మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి.

తెలంగాణ మంజీరా చండూరు మండలం అక్టోబర్ 22

మునుగోడు నియోజకవర్గ రైతుల ప్రయోజనాల కోసం శివన్నగూడెం ప్రాజెక్టును పూర్తి చేసే వరకు తన పోరాటం ఆగదని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి స్పష్టం చేశారు. కన్నీరు కారిస్తే ప్రాజెక్టు పూర్తికాదని, చెమట చుక్క చిందించి పోరాడితేనే శివన్నగూడెం ప్రాజెక్టును సాధించుకోగలమని అన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ సహకారంతో శివన్నగూడెం ప్రాజెక్టు పనులను 80 శాతం వరకు పూర్తి చేశామని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తున్నా, ప్రాజెక్టు వద్ద తట్టెడు మట్టి కూడా తీయలేదని విమర్శించారు.నల్గొండ జిల్లా ప్రజల హక్కుల కోసం మాట్లాడాల్సిన అధికార పార్టీ ప్రజాప్రతినిధులు ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నించారు. మహబూబ్‌నగర్ ప్రాంతంలో నల్గొండ జిల్లా ప్రాజెక్టులకు నీళ్లు ఇవ్వకూడదంటూ ధర్నాలు జరుగుతున్న నేపథ్యంలో, మన ప్రాంత ప్రజలు మౌనంగా ఉండటం సరికాదన్నారు.మన హక్కుల సాధన కోసం మనమే పోరాడాలని పిలుపునిచ్చారు. త్వరలో భారీ ధర్నా :శివన్నగూడెం ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని సహించబోమని కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి హెచ్చరించారు.ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ త్వరలోనే భారీ ధర్నా నిర్వహిస్తామని ప్రకటించారు.తన గొంతులో ప్రాణం ఉన్నంతవరకు శివన్నగూడెం ప్రాజెక్టును పూర్తి చేయించేందుకు పోరాడుతానని, ఆ ప్రాజెక్టు నీటితో మునుగోడు నియోజకవర్గ రైతుల కాళ్లు కడుగుతానని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

ఏషియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో డా.నరహరి మహేశ్వరం

తెలంగాణ మంజీరా యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో అక్టోబర్ 22

వినూత్న నెయిల్ ఆర్ట్‌తో చిత్రాలు రూపొందిస్తూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ చిత్రకారుడు నరహరి మహేశ్వరం తాజాగా ఏషియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించారు.చేతి గోళ్లపై రాజకీయ ప్రముఖులు, సామాజిక అంశాలు, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను చిత్రీకరిస్తూ ఆయన ఈ గుర్తింపు పొందారు.ఉమ్మడి నల్గొండ జిల్లా ఆత్మకూరు మండల కొరటికల్ గ్రామానికి చెందిన నరహరి మహేశ్వరం 1989 నుంచి నెయిల్ ఆర్ట్‌పై ఆసక్తితో ప్రయోగాలు చేస్తున్నారు. ఇప్పటివరకు 140కి పైగా చేతి గోళ్లపై వివిధ చిత్రాలను రూపొందించారు. ఒక్కో గోరును పెంచేందుకు సుమారు ఏడాదిన్నర సమయం పడుతుందని తెలిపారు. నెహ్రూ,అల్లూరి సీతారామరాజు చిత్రాలతో ప్రారంభించి ప్రపంచ వింతలు,కాకతీయ కళాతోరణం,పాలపిట్టతో పాటు పర్యావరణ పరిరక్షణ, నీటి పొదుపు, ఆడపిల్లల ప్రాధాన్యత వంటి సామాజిక సందేశాలను తన నెయిల్ ఆర్ట్ ద్వారా చాటారు.నెయిల్ ఆర్ట్‌లో తన ప్రత్యేక ప్రతిభకు ఇప్పటికే ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో ఫస్ట్ నెయిల్ ఆర్టిస్ట్‌గా గుర్తింపు పొందినట్లు నరహరి తెలిపారు. ప్రస్తుతం అమీర్‌పేటలోని సిస్టర్ నివేదిత స్కూల్‌లో డ్రాయింగ్ టీచర్‌గా పనిచేస్తూనే చిత్రకళలో తన ప్రయోగాలను కొనసాగిస్తున్నారు.

మతసామరస్య కేంద్రం కడప పెద్దదర్గా శనివారం నుంచి ఉరుసు మహోత్సవాలు

నెల్లూరు, అక్టోబర్ 22,

: దక్షిణ భారత అజ్మీర్ గా పేరు గడించిన సుప్రసిద్ధ కడప పెద్ద దర్గా ఉరుసు మహోత్సవాలు ఈ నెల 24 నుంచి 30 వరకు ఘనంగా జరుగుతాయి.

కడప అమీన్ పిర్ దర్గాలో వెలసి ఉన్న హజ్రత్ సూఫీ సర్ మస్త్ చిల్లకష్ ఖాజా సయ్యద్ ఆరిఫుల్లా మొహమ్మద్ మొహమ్మదుల్ హుస్సేనీ సాని సాహెబ్ ఉరుసు ఉత్సవాలు పెద్ద గంధమహోత్సవముగా పేర్కొంటారు. కడప జిల్లా నుంచే కాకుండా రాష్ట్రం నలుమూలల నుంచి రాష్ట్రేతర ప్రాంతాల నుంచి కూడా విశేషంగా భక్తులు హాజరై దర్గా ఉత్సవాల్లో పాల్గొంటారు. దేశం నలుమూలల ఉన్న లక్షలాది శిష్యులు కూడా ఈ ఉరుసు సందర్భంగా దర్గాకు విచ్చేస్తారు. వేలాది ప్రజలు పాల్గొని తమ కోర్కెలు తీరెందుకు మొక్కుకుంటారు. కోర్కెలు తీరిన వారు మొక్కులు చెల్లించుటకు విచ్చేస్తారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని పెద్ద స్థాయిలో ప్రజలు ఈ ఉరుసు కార్యక్రమంలో పాల్గొని పెద్ద దర్గా ఆరిఫ్ వుల్లా హుసేని వారి ఆశీస్సులు పొందవలసిందిగా కోరారు.పెద్ద దర్గా చరిత్రపెద్ద దర్గా మొదటి సూఫీ (మూలపురుషుడు) హజరత్ ఖ్వాజా సయ్యద్ షా పీరుల్లా మహమ్మదుల్ హుసేనీ చిష్తీవుల్ ఖాద్రీ నాయబ్-ఎ-రసూల్. ఈయన ప్రవక్త మహమ్మద్ వంశీయుడు. నిరాడంబరుడు, దైవాంశ సంభూతుడు. ఈయన కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ పట్టణం నుంచి 1683లో కడపకు చేరుకున్నారు. 1716లో అమీన్ పీర్ దర్గాలో జీవసమాధి అయ్యారు. ఇతను సూఫీ తత్వాలు, బోధనలు ప్రజలకు వివరిస్తూ ప్రజాభిమానం పొందారు. అప్పట్లో కడప ను పరిపాలిస్తున్న నేక్ నామ్ ఖాన్ఈయనకు శిష్యుడయ్యాడు. నేక్ నేక్ నామ్ ఖాన్ తన గురువుకు జీవసమాధి నిర్మించిన పవిత్ర స్థలమే ఈ పెద్దదర్గా.అప్పట్లోనే దర్గా నిర్మాణం జరిగింది.ఇతని ఇరువురు కుమారుల్లో పెద్ద కుమారుడు ఆరీఫుల్లా హుసేనీ కడప పీఠాధిపతి కాగా, మరో కుమారుడు అహమ్మద్ హుసేనీ నందలూరు పీఠాధిపతిగా నియమితులయ్యాడు. కడప పీఠాధిపతుల మరణానంతరం పెద్ద కుమారుడు పీఠాధిపతిగా కొన సాగుతూ వస్తున్నారు. ఈ పరంపరలో ప్రస్తుతం 11వ పీఠాధిపతిగా అరీఫుల్లా హుసేనీ కొనసాగుతున్నారు.కఠోర తపస్సులో మూడవ పీఠాధిపతి ఆరీఫుల్లా హుసేనీ వారసుడైన హజ్రత్ సూఫీ సర్మస్‌సానీ చిల్లకష్ ఖ్వాజా సయ్యద్‌షా ఆరీపుల్లా మహమ్మద్ మహమ్ముదుల్ హుసేనీసానీ 11వ ఏట ఇంటి నుంచి వెళ్ళి తాడిపత్రి సమీపంలో గుహల్లో 50 సంవత్సరాలు తపస్సు చేసారు. అటు తర్వాత కడప సమీపంలోని గండి వాటర్‌వర్క్స్ గుహల్లో 13 సంవత్సరాలు తపస్సు చేపట్టారు. గండివాటర్ వర్క్స్ కొండల్లో ఇతను తపస్సు చేస్తున్నట్లు మేకలకాపరి గుర్తించాడు. నిత్యం ఒక మేక, కొండల్లోకి వెళ్ళి వస్తుండడం కాపరి గమనించాడు. ఒకరోజు దానిని వెంబడించగా తపస్సులో నిమగ్నమై పెద్ద ఎత్తున జడలున్న

వ్యక్తి కనిపించాడు. అంతలోనే అతను ఈ విషయం బయట చెప్పవద్దని, చెబితే నీకే అరిష్టమని అన్నాడట. అయితే మేక నిత్యం గుహలోకి వచ్చి ఏమి చేస్తుందని సందేహం వెలిబుచ్చగా, ప్రక్కనే వున్న పెద్ద పామును చూపించి దీనికి పాలు ఇస్తున్నట్లు స్వామి వివరించారట.ఈ మహత్తును గమనించిన మేకల కాపరి తన తల్లికి కళ్ళు కనిపించవని, ఎలాగైనా కళ్ళు తెప్పించాల్సిందిగా స్వామిని ప్రార్థించారు. స్వామి మేకతో పాటు మీ తల్లిని ఈ ప్రాంతానికి తీసుక రావాల్సిందిగా ఆదేశించారు. ఆ మేరకు స్వామి దగ్గరకు తల్లి, మేకతో పాటు కాపరి చేరుకుంటాడు. మేక పాలతో ఆయన కాపరి తల్లి కళ్ళు శుద్ధి చేసి చూపు తెప్పించారు. అటు తర్వాత కడప దర్గాలో జరుగుతున్న ఉరుసు ఉత్సవానికి ఆమె వస్తుందని, ఉత్సవంలో స్వామి పోలికలు వున్న ఓ మహిళ కనిపించడంతో తదేకంగా ఆమె వంక కాపరి తల్లి చూస్తుందని, విషయం ఏమిటని ప్రశ్నించగా కొండ గుహల్లో మీలాగే ఓ స్వామి ఉన్నారంటూ కాపరి తల్లి వివరిస్తుంది.అందరూ ఆ గుహల్లోకి వెళ్ళి చూడగా అక్కడ తపస్సు చేస్తున్నది తన తమ్ముడుగా స్వామి పోలికలతో ఉన్న ఆ మహిళ గుర్తించింది. పెద్ద దర్గాకు రావాల్సిందిగా పీరుల్లా హుస్సేనీ (స్వామి) వంశీయులు కోరుతారు.10 రోజుల అనంతరం వస్తానని చెప్పడంతో అక్కడ నుంచి ఊరేగింపుగా స్వామిని తీసుకు వస్తారు. అదే ఆనవాయితీ నేటికీ కొనసాగుతోంది.ఆ గురువు సంతతికి చెందినవారు వారసత్వంగా దర్గా పీఠాధిపత్యం చేస్తున్నారు. 8వ గురు పీఠాధిపతి హజరత్ ఖ్వాజా సయ్యద్ షా అమీనుల్లా మహమ్మద్ మహమ్మదుల్ హుసేనీ చిష్తీవుల్ ఖాద్రీ హిందీ, అరబ్బీ, సంస్కృత భాషల్లో గొప్ప పండితుడు. 9వ పీఠాధిపతి హజరత్ ఖ్వాజా సయ్యద్ షా పీరుల్లా మహమ్మద్ మహమ్మదుల్ హుసేనీ దర్గాను బాగా అభివృద్ధి చేశారు. ముఖ ద్వారం నిర్మించారు. పూర్వసమాధులను పునర్నిర్మించారు. ముషాయిరా గదిని నిర్మించారు. ప్రవక్త చిహ్నాలను ప్రదర్శించే భవనాన్ని నిర్మించారు

ఉరుసుఉత్సవంఅమీన్‌పీర్ దర్గాలో పెద్ద, చిన్న కలిపి మొత్తం 18 దర్గాలు ఉన్నాయి. ప్రతి నెల గంథం, ఉరుసు ఇక్కడ జరుగుతోంది.వాటిలో పీరుల్లా మాలిక్ హుసేనీ ఉరుసు ఉత్సవం ఉర్దూ నెల ప్రకారం మొహర్రం నెలలో జరుగుతోంది. ఆరీపుల్లా హుస్సేనీ ఉరుసు ఏడు రోజుల పాటు 'మదార్' నెల (ఈ సంవత్సరం అక్టోబర్ 24)లో నిర్వహిస్తారు. దాదా ముర్షాద్ అమీనుల్లా హుసేనీ ఉరుసును ఖాదర్ నెలలో, హేదుల్లా హుసేనీ ఉరుసు రంజాన్ మాసంలో నిర్వహిస్తారు. అలాగే అమీనుల్లా హుస్సేనీ ఉరుసు తేరాతేజీ నెలలో భారీ ఎత్తున నిర్వహిస్తారు.అక్టోబర్ 24 శనివారం సర్ గిరోలు పకీర్లు వారి వారి స్థానాల్లో ఆసీనులవుతారు. సాంప్రదాయ బద్ధంగా11వ పీఠాధిపతి గంధమహోత్సవానికి శ్రీకారం చుడతారు. అక్టోబర్ 25 ఆదివారం గంధం మహోత్సవము. 26వ తేదీన ఉరుసు. 27వ తేదీ ముషాయిర (కవి సమ్మేళనం). 28న గొప్ప ఖవ్వాలి, 29వ తేదీ మధ్యాహ్నం ఒంటిగంటకు కడప నగర చివర ఉన్న గండి వాటర్ వర్క్స్ వద్ద దర్గా11వ పీఠాధిపతి ఫాతేహ చేసి భక్తులకు ప్రజలకు అన్నప్రసాద కార్యక్రమము నిర్వహిస్తారు.